# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



**ఎటపాక పెన్ పవర్ మే 30:** పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక పంచాయతీ వీరయ్యగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు వారం రోజుల పాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఫీల్డ్ అసిస్టెంట్ వీరభద్రం ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టారు. పెరుగుతున్న ఎండల నేపథ్యంలో ఉపాధి కూలీలకు ఉపశమనం కల్పించేందుకు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి గద్దల రమణయ్య, జగ్గవరం ఫారెస్ట్ అధికారి, హైదరాబాద్‌కు చెందిన ఏపూరి శ్రీధర్ దాతలుగా వ్యవహరించారు. కార్యక్రమాన్ని గణేశుడు శ్రీనివాస్, గద్దల రమణయ్య, గోడ్ల శ్రీనివాస్, గుడిమల్ల రాము, పెన్ పవర్ వెంకట్ తదితరులు ముందుండి విజయవంతం చేశారు. కూలీలు దాతలకు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు




# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు




**భీమవరం, మే 30 (పెన్ పవర్)**

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరిక

జిల్లాలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నివారణ చట్టం (పీసీపీఎన్‌డీటీ) అమలుతీరును సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న స్కానింగ్ కేంద్రాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే లింగ నిర్ధారణ కోసం ప్రయత్నించే గర్భిణీలు, వారి కుటుంబ సభ్యులు కూడా చట్టపరంగా శిక్షార్హులేనని హెచ్చరించారు.

సమాజంలో బాలికల సంఖ్య తగ్గిపోకుండా చూడటం, ఆడ శిశువుల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించి, రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. చట్టం అమలులో ఎటువంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

పీసీపీఎన్‌డీటీ చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అవసరమని పేర్కొన్న కలెక్టర్, ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, ఇతర ప్రజా ప్రదేశాల్లో అవగాహన బోర్డులు ఏర్పాటు చేసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బాలికల పట్ల గౌరవ భావన పెంపొందించేలా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

జిల్లాలో స్కానింగ్ కేంద్రాలపై నిర్వహిస్తున్న తనిఖీల వివరాలను సమీక్షిస్తూ, 2025 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు భీమవరం డివిజన్ పరిధిలో 27, నరసాపురం డివిజన్ పరిధిలో 30 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే 2026 ఏప్రిల్, మే నెలల్లో నరసాపురం డివిజన్ పరిధిలో మరో 9 డెకాయ్ ఆపరేషన్లు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ చర్యల ద్వారా అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలను నియంత్రించడంలో మంచి ఫలితాలు సాధిస్తున్నామని పేర్కొన్నారు.

ఆచంట-కోడేరు రోడ్డులో కొత్తగా ఏర్పాటు చేయనున్న ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ స్కానింగ్ కేంద్రానికి సమావేశంలో అనుమతి మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 9 స్కానింగ్ కేంద్రాల రెన్యువల్ దరఖాస్తులను కూడా కమిటీ ఆమోదించిందన్నారు. అదనంగా మూడు స్కానింగ్ కేంద్రాలు మార్పులు, చేర్పుల కోసం సమర్పించిన దరఖాస్తులకు కూడా సమావేశంలో ఆమోదం లభించినట్లు వివరించారు.

సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. గీతాబాయి, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఎం.ఎస్.వి.ఎస్. బద్రిరాజు, సీఐ పి. మురళీకృష్ణ, డాక్టర్ ఐ. లక్ష్మి, కమిటీ సభ్యులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఐగాట్ కోర్సుల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు





**పెన్ పవర్, భీమవరం: మే 30:**

జిల్లా జాయింట్ కలెక్టర్ టీ. రాహుల్ కుమార్ రెడ్డి

ఐగాట్ కర్మయోగి పోర్టల్‌లో కోర్సులు పూర్తి చేసి ప్రథమ స్థానాల్లో నిలిచిన ఉద్యోగులకు పీజీఆర్ఎస్ సమావేశంలో ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టీ. రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు.

శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని వశిష్ఠ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఐగాట్ కర్మయోగి పోర్టల్‌లో ఉద్యోగులు పూర్తి చేసిన కోర్సుల ప్రగతిని శాఖల వారీగా, మండలాల వారీగా సమీక్షించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఐగాట్ కర్మయోగి పోర్టల్ ద్వారా నైపుణ్యాభివృద్ధి కోర్సులు పూర్తి చేసి తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. 010 పద్దు కింద జీతాలు పొందుతున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా పోర్టల్‌లో నమోదు చేసుకుని శాఖాపరమైన కోర్సులను పూర్తి చేయాలని తెలిపారు.

మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉద్యోగులు తమ వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి కనీసం 48 కోర్సులు పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. డీడీవోలు తమ పరిధిలోని ఉద్యోగులతో కోర్సులు పూర్తి చేయించేందుకు రోజువారీ సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వచ్చే సోమవారం నాటికి ప్రతి శాఖ గణనీయమైన ప్రగతి సాధించాలని స్పష్టం చేశారు.

ఐగాట్ కోర్సుల పూర్తి చేయడంలో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ముందంజలో ఉందని ప్రశంసించారు. ప్రతివారం నిర్వహించే సమీక్ష సమావేశాల్లో టాప్-3 శాఖలను ఎంపిక చేసి అభినందిస్తామని తెలిపారు. కోర్సుల పూర్తి చేయడంలో విశేష ప్రగతి సాధించిన ఉద్యోగులను కూడా ప్రత్యేకంగా ప్రశంసిస్తామని పేర్కొన్నారు.

సర్వే అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ ఏఎన్‌ఎంలు, వ్యవసాయ మరియు సెరికల్చర్ శాఖల సిబ్బంది కోర్సులను పూర్తి చేయాల్సి ఉందని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది హీట్ వేవ్స్‌కు సంబంధించిన కోర్సులు పూర్తి చేస్తే వైద్య రంగానికి సంబంధించి మెరుగైన అవగాహన పెరుగుతుందని తెలిపారు.

సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ మాట్లాడుతూ తమ పరిధిలోని విద్యార్థులు బ్రెయిలీ లిపి ద్వారా కూడా కోర్సులను అభ్యసిస్తున్నారని వివరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఓ కె. శివపార్వతి, డీపీఓ వై. దోసిరెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహానాడు 11 క్లస్టర్లో విజయవంతం చేసిన తెలుగుదేశం నాయకులు , కార్యకర్తలు , అభిమానులకు కృతజ్ఞతలు



**తాడేపల్లిగూడెం. పెన్. పవర్. మే 30:** ఈనెల 27, 28 తేదీల్లో తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో 11 క్లస్టర్లో జరిగిన మహానాడు కార్యక్రమం విజయవంతం అయిందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణాల కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ బాబ్జి అన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా జరిగిన ఈ మహానాడు 11 క్లస్టర్లో తెలుగుదేశం నాయకులు , కార్యకర్తలు , అభిమానుల మధ్య ఎంతో వేడుకగా జరిగిందన్నారు. దీన్ని విజయవంతం చేసిన 11 క్లస్టర్ ఇన్చార్జిలు కి వారికి సహాయ సహకారాలు అందించిన మండల, పట్టణ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. డిజిటల్ మహానాడు అన్నది చాలా క్లష్టతరమని, ఎండల తీవ్రత నేపథ్యంలో కూడా తెలుగుదేశం పార్టీ అభిమానులు ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ వర్చువల్ మహానాడు ను తిలకించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే ఒక క్రమశిక్షణ గల పార్టీ అన్నారు. ఇన్ని కార్యక్రమం జరిగిన ఎక్కడ ఏ చిన్న సమస్య రాకుండా ఎంత చక్కగా కార్యక్రమం చేయడం పట్ల ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులకి, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 27వ తేదీ మొదటి రోజు జెండా ఆవిష్కరణలు, రెండో రోజు 28వ తేదీ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయా గ్రామాల్లో విగ్రహాలకు పూలమాలలు వేయటం, కేక్ కట్ చేయడం జరిగిందన్నారు. యువ నాయకుడు లోకేష్ ఆలోచనలతో ఈ డిజిటల్ మహానాడు కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. దీనిపై తాను ఎంతో సంతృప్తిగా ఉందన్నారు. భవిష్యత్తులో పార్టీ ఎటువంటి కార్యక్రమాలు ఇచ్చిన ఈ విధంగా విజయవంతంగా చేయటానికి కృషి చేస్తామని తెలిపారు. దీనికి సహకరించిన క్లస్టర్ ఇంచార్జ్ లకు గ్రామ, వార్డు ఇన్చార్యులకు, బూత్ ఇన్చార్జిలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు..

# కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు వెంటనే ఇవ్వాలి.



**కాంట్రాక్టు ఉద్యోగాలను రెగ్యులర్,చేయాలి.**

**వి.ఆర్.పురం పెన్.పవర్.మే.30:** మండలంలోని రేఖపల్లి,ప్రాథమిక ఆరోగ్యంకేంద్రంలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్నఉద్యోగులకుగత మూడునెలలనుండి జీతాలు రాకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని,కాంట్రాక్టుఉద్యోగులు ఒకప్రకటనలోతెలిపారు. ఈకాంట్రాక్టు ఉద్యోగులకు గతంలోసి.ఎఫ్.ఎం.ఎస్.నుండి జీతాలు ఇచ్చే వారు,మార్చినెల2026నుండి నిధిపోర్టల్,నుండి జీతాలుఇవ్వాలని,నిధిపోర్టల్,లో వైద్యశాఖ,కాం ట్రాక్టుఉద్యోగాలు పూర్తివివరాలు నమోదుకాలేదు. ప్రభుత్వంఉత్తర్వులు ఇవ్వటం జరిగిందని, పేర్కొన్నారు. ప్రస్తుతంఇంతవరకు నిధిపోర్టల్,లో వైద్యశాఖకాంట్రాక్టు ఉద్యోగాలు పూర్తివివరాలు నమోదుకాలేదు. ఉద్యోగులకు జీతాలురాకపోవ డంతోకాంట్రాక్టుఉద్యోగులు నివసించే గృహాలకు అద్దెలు,వారిపిల్లలు చదువుకొనేందుకు,ఫీజులు, కట్టలేని,పరిస్థితి,నిత్యావసర సరుకులు,కొనలేని, తినలేని,స్థితిలోఉన్నామంటూవారుఆవేద నవ్యక్తం చేశారు. కాంట్రాక్టుఉద్యోగులు,భాదలను అర్థంచేసుకొని, నిధిపోర్టల్,లోవివరాలు నమోదుచేసి,అన్ని విధాలుగా మమ్మల్నిఆదుకోవాలని,ప్రభుత్వాన్నికోరారు. ఏజెన్సీ ప్రాంతాలలోపది,పదిహేను,సంవత్సరాల నుండిపని చేస్తున్నకాంట్రాక్టు ఉద్యోగాలను రెగ్యులర్,చేయాలని, మిగిలిన వారికీ వందశాతం గ్రాస్,శాలరీ ఇవ్వాలని, కూటమి ప్రభుత్వాన్ని,డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో శ్రీనివాస్,రత్తయ్య,మీనా,శాంతిప్రియా,ప్రియాంక,సుబ్బ మ్మ,మంగ,తదితరులు,పాల్గొన్నారు.




# అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**గోకవరం పెన్ పవర్ మే 30 :--**గోకవరం మండలం తంటికొండ గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి తాటేకు పాకలు అగ్రికి ఆహుతి నిరాశరులైన బాధితులను జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పరామర్శించారు. కొత్తగా 3 నెలలు కింద నిర్మించిన ఆకుల సత్తిబాబు టిఫెన్ హోటల్, జొన్నల రాజా కిరాణా షాప్ పూర్తిగా అగ్నికి బూడిదైనవి. శనివారం నాడు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తంటికొండలో బాధితులను పరామర్శించారు. నష్టపోయిన వారికి సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. నష్టపోయిన వారికి ప్రభుత్వపరంగా సహాయం అందించాలని రెవెన్యూ అధికారులు ఆదేశించారు. స్థానిక టిడిపి మండల నాయకులు దాసరి సీతారామకృష్ణ రెండు కుటుంబాలకు వేరు వేరుగా రూ. 5 వేలు చొప్పున మొత్తం రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు, జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి చైర్మన్ అడపా భరత్ కుమార్, గోకవరం మండల టీడీపీ కన్వీనర్ పిల్ల చంటిబాబు, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గళ్ళ రాము, తంటికొండ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నాగం వెంకటపతి, జనసేన నాయకులు మిరియాల గాంధీ, టిడిపి మాజీ ఎంపీటీసీ గెడ్డం బాబు తదితరులు పాల్గొన్నారు.

